పెందుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పెందుర్తి: జిల్లాలో అతిపెద్ద మండలంగా ఉన్న పెందుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, స్థానిక బాలుర వసతి గృహంలో విద్యార్థుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కన్వీనర్ వై.రాంబాబు, జిల్లా కార్యదర్శి యు.నాగరాజులు ఎమ్మెల్యే అదీప్ రాజ్‌కు శనివారం ఉదయం ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పెందుర్తిలో 2018లో ప్రారంభించిన బీసీ బాలుర వసతిగృహంలో వంద మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, గత ఐదు సంవత్సరాలుగా వారు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తక్షణమే బీసీ హాస్టల్లో బోరు వేయించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి పరిసర ప్రాంత విద్యార్థుల కష్టాలు గట్టెక్కించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వసంత్, చైతన్య వెంకట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి పాలనలో పండగకి పస్తులేనా
టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర - అనకాపల్లి: ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు తీసుకుంటామనే ఆశలు ఉద్యోగులకు క్రమంగా సన్నగిల్లుతున్నాయని సంక్రాంతి పండగకు జగన్ రెడ్డి పాలన వలన పస్తులు తప్పవని మాజీ శాసనమండలి సభ్యులు, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ అన్నారు. సంక్రాంతి పండగకు ఖర్చులు భారీగా ఉంటాయని అది దృష్టిలో పెట్టుకుని కూడా ఉద్యోగుల జీతాలు సకాలంలో వేయకపోవడం ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 108 ఉద్యోగులకు 2 మాసాలు నుండి జీతాలు పడలేదని, అదేవిధంగా అనకాపల్లి జిల్లాలో పెన్షర్లకు నేటికి జీతాలు పడలేదని అన్నారు. ఇప్పటికైనా పేరు గొప్ప ఊరు దిబ్బలా కాకుండా పనిచేసిన ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలన్న కనీస జ్ఞానాన్ని భగవంతుడు జగన్మోహన్ రెడ్డికి కలుగజేయాలని జగదీష్ కోరారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు
ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

విశాలాంధ్ర - నాతవరం: అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శనివారం రెండో రోజు నాతవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, మండల పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, వైస్ ఎంపిపిలు పైల సునీల్, మైనం గోపి, నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపిటిసి కరక రేణుక, చెక్క ప్రభావతి, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అంకంరెడ్డి పార్వతి, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు.

సరియా వలంటీర్లకు ఎస్పీ అభినందన

విశాలాంధ్ర - అనంతగిరి: సరియా జలపాతం వద్ద ప్రమాదాల నివారణకు పోలీసులకు పూర్తి స్థాయి సహకారాలు అందించిన స్థానిక పంచాయతీ సర్పంచ్ సలుగు మాధవిని, జలపాతం వలంటీర్లను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆయన కార్యాలయం వద్ద అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరియా జలపాతంలో నిత్యం అనేక ప్రమాదాలు జరిగేని అక్కడ వలంటీర్లను ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు తగ్గాయన్నారు. ఈ సందర్భంగా వలంటీర్లకు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావుకు, హెూంగార్డు కృష్ణమూర్తికు నగదు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ప్రతాప్ శివకుమార్, అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడీ బాబు, ఎస్ఐ కరకా రాము పాల్గొన్నారు.

ఉక్కులో ఓబీసీ ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఓబీసీ ఎన్నికలు స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ సి.ఐ వి.శ్రీనువాస్‌రావు ఆధ్వర్యంంలో ప్రశాం తంగా జరిగాయి. మొత్తం 2260 మంది ఓటు హక్కు వినియో గించుకున్నారు. ఉక్కు యాజమాన్యం మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. క్యూయుటిడి వద్ద వర్క్ డిపార్టుమెంట్స్‌లో మొదటి పోలింగ్ కేంద్రంలో 1110, రెండవ పోలింగ్ కేంద్రం 1015, మూడవ పోలింగ్ కేంద్రంలో ఎల్ అండ్ డి.సిలో 119 పోలింగ్ అవ్వగా మాధవరం, జగ్గయ్యపేట మైన్స్ నుంచి 16 పోలింగ్ అయ్యాయి. మొత్తం 2260 పోలింగ్ అయినట్లు జె.వెంకటేశ్వరరావు తెలిపారు. జీఎం (హెచ్ఆర్) కంచర్ల సంజీవరావు పర్యవేక్షణలో పోలింగ్ జరిగింది.

ప్యానల్ -2 ఘన విజయం

ఈ ఎన్నికలో ప్యానల్-3పై ప్యానల్ -2 ఘన విజయం సాధించింది. ప్యానల్ -1కు 96 ఓట్లు రాగా ప్యానల్-2కు 1294, ప్యానల్ -3కి 864 ఓట్లు , 6 ఓట్లు చెల్లుబాటు కాలేదు. ప్యానల్-3పైన ప్యానల్ 2 430 ఓట్లుతో ఘన విజయం సాధించారు. ఈ విజయానికి ప్రధాన అధ్యక్షులు బి.అప్పారావు కీలకంగా వ్యవహరించారు.

పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ఏ.పి. పంచాయితీరాజ్ మినిస్టీరియల్ సంఘం తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడు ఎస్.సత్తిబాబు, గౌరవాధ్యక్షుడు కూర్మారావు ఆధ్వర్యంలో చోడవరం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. వారిలో చోడవరం తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా ఎం.పి.పి కార్యా లయం, ఎల్.కామేశ్వ రరావు (పరిపాలనాధికారి, ఎం.పి.పి. కార్యా లయం, చీడికాడ), కార్యదర్శిగా సి.హెచ్.సింహాచలం (టైపిష్టు, ఎం.పి. పి. కార్యాలయం వి.మాడుగుల), ఉపాధ్యక్షుడిగా వి.రామారావు (సీని యర్ అసిస్టెంట్, సబ్ ట్రెజరీ, చోడ వరం), కోశాధికారిగా బి.పుష్పలత (రికార్డు అసిస్టెంట్, జెడ్పి.జి.హెచ్.ఎస్., చోడవరం), సంయుక్త కార్యదర్శిగా ఏ.బాలాజీరావు (జూనియర్ అసిస్టెంట్, జెడ్పి హెచ్.ఎస్. వి.మాడుగుల), జిల్లా కౌన్సిల్ సభ్యులుగా డి.కొండ లరావు (జూనియర్ అసిస్టెంట్, పి.ఐ.యు, చోడవరం), తదితరులున్నారు.

ఆక్రమణలపై తహాశీల్దార్ కొరడా

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవర పాలెం తహాశీల్దార్ ప్రసాదరావు ఆక్రమణలపై కొరడా ఝులిపిస్తున్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని కొత్తపాలెంలో ఆక్రమణలను రెవెన్యూ సిబ్బంది తొలగించారు. పొక్లెయిన్ సహాయంతో ఆక్రమణలు తొలగించారు. ఇకపై ఎవరైనా ఆక్రమణలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సిమెంటు రహదారుల నిర్మాణానికి శ్రీకారం

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని చౌడుపల్లి పంచాయతీలో సిమెంటు రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్టు ఆ పంచాయతీ సర్పంచ్ జి.లలిత, ఎంపీటీసీ సభ్యురాలు ఎల్.మీనా కుమారి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఆ పంచాయతీ సచివాలయం-2లో మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో బయలు కించంగిలోని వలు వీధులలో సిమెంటు రహదారులు నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చొరవతో సిమెంట్ రహదారులతో మహర్దశ పట్టనుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేష్, వైసీపీ నాయకులు మచ్చలింగం, చైతన్య, ఆనంద్, వార్డ్ సభ్యుడు కార్తీక్, బాబురావు, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు

పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - కె.కోట పాడు: మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను ఆనుకొని నూతనంగా నిర్మించిన సబ్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాల యాలను శనివారం ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి పంచా యతీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బిశెట్టి సత్యవతితో పాటు డిఐజి ఎస్.హరికృష్ణ, అనకాపల్లి ఎస్‌పి గౌతమి శాలి ప్రారంభించారు. మంత్రి ముత్యాల నాయుడు చొరవతో అనతి కాలంలోనే అన్ని వసతులతో కూడిన నూతన భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సునీల్, సిఐ తాతారావు, ఎస్సై ధనుంజయ, ఏ.కోడూరు ఎస్సై రామకృష్ణ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జెడ్పీటీసీ అనురాధ, లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పాడేరు: జిల్లాలోని మత్స్యకారులు ఆ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ మహిళా మత్స్యకారులకు 60 శాతం, జనరల్, బిసి మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని లబ్దిదారులు వినియోగించుకోవాలని సూచించారు. వెయ్యి హెక్టార్ల విస్తీర్ణం కలిగిన రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకానికి రూ. 3 లక్షలు, మంచి నీటి రిజర్వాయర్లలో కేజ్ కల్చర్‌కు రూ.3 లక్షలు, ఐసు బాక్స్‌తో కూడిన మోటార్ సైకిల్ సరఫరాకు రూ.75 వేలు నిర్ణయించినట్టు తెలిపారు. ఈ-మత్స్యకార్ వెబ్సైట్ www//ematsyakar.com/pmmsy నందు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వివరాలకు 97018 57618, 8143916878 సంప్రదించాలన్నారు.

ఉత్తమ సీఐగా అశోక్‌కుమార్

విశాలాంధ్ర - సీలేరు: జికెవీధి సిఐ అశోక్‌కుమార్ ఉత్తమ ప్రతిభ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సిఐ విధి నిర్వహణలో ఎంతో ధైర్యసాహసాలతో కీలక కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చాటారు. ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా వార్షిక సమావేశంలో ఎస్పీ సతీష్‌కుమార్ చేతుల మీదుగా సిఐ ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కాండ్రేగుల

విశాలాంధ్ర - మల్కాపురం : న్యాయవాది కాండ్రేగుల జగదీశ్వర్‌రావును సెషన్స్ జడ్జికోర్టు ప్రధాన జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా శనివారం పారిశ్రామిక ప్రాంత వైసీపీ ఇంచార్జ్ దాడి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కోర్టు చాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాడి పశువుల అభివృద్ధే లక్ష్యంగా పశు ఆరోగ్యం కోసం, పాడి రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. శనివారం యలమంచిలి మండలంలోని రుక్మిణిపురం గ్రామంలో జగనన్న పాలవెల్లువలో భాగంగా జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, మద్రి రాజు, గ్రామ వైసిపి నాయకులు కరణం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-రాంబిల్లి: యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలో గల దిమిలి, కట్టబోలు గ్రామాలలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు, రాంబిల్లి మండల టీడీపీ అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వరరావు (దిన్ బాబు)లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గమైన పాలనను ప్రతి గడపకూ వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహిళా అధ్యక్షురాలు ఎల్లమ్మ దేవి, నాయుడు త్రిమూర్తులు, బుజ్జి, ప్రకాష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అనేక అభివృద్ధి పథకాలు
మంత్రి సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర మత్స్య, పాడి, పశుగణాభివృద్ధి, డైరీ శాఖ మంత్రి డా.సిదిరి అప్పల రాజు అన్నారు. శనివారం ఉదయం విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో రూ.2.75 కోట్లతో నిర్మించిన ఆధునిక పరిశుభ్రమైన చేపల మార్కెట్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ మార్కెట్‌లో 116 మంది మత్స్య కారులు చేపలు అమ్ముకునేందుకు వీలు పడు తుందని అన్నారు. ఈ మార్కెట్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ అనుసంధానంతో నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున మాట్లాడుతూ సుమారు 10,000 కుటుంబాలు ఫిషింగ్ హార్బర్‌లో రోజువారి చేపలు, రొయ్యలు విక్రయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారని, వాటిని విక్రయించేందుకు స్థలము పరిశుభ్రంగా ఉండడం లేదని విక్రయదారులు అభిప్రాయం వ్యక్తం చేశారని, అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధునిక పరిశుభ్రమైన చేపల మార్కెట్ నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ క్యాక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, జె డి ఫిషరీస్ టి.సుమలత, ఫిషరీస్ డైరెక్టర్ విజయ్ చంద్ర, మెకనైజ్డ్ బోట్ అసోసియేషన్ ప్రతినిధులు , వార్డ్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జీ-20 సదస్సుకు పక్కా ఏర్పాట్లు
పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి

విశాలాంధ్ర - విశాఖ : మార్చి 28, 29 తేదీల్లో జరగబోయే జీ -20 సదస్సుకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి అన్నారు. శనివారం మధ్యాహ్నం వీఎమ్మార్డీఏ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 28, 29 తేదీల్లో జరిగే సదస్సుకు నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సదస్సుకు సుమారు 45 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. 100 నుండి 150 మంది ప్రతినిధులతో పాటు మన రాష్ట్రం నుంచి సుమారు 50 మంది వరకు సదస్సులో పాల్గొంటారని తెలిపారు. వివిధ దేశాల నుండి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా విశాఖ నగరాన్ని సుందరీకరణ చేస్తున్నామన్నారు. కలెక్టర్ ఏ.మల్లికార్జున మాట్లాడుతూ జీ -20 సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందని, 8 జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీలు స్టేట్ లెవెల్ కమిటీలకు అనుబంధంగా పని చేస్తాయన్నారు. జిల్లాలో ప్రముఖంగా 10 టూరిస్ట్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. పోర్టు, నేవీ అధికారుల సహకారంతో జీ -20 సదస్సు ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్, ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జీవీఎంసీ పి.రాజాబాబు పాల్గొన్నారు.

భీమిలి అభివృద్ధిపై సీఎం దృష్టి: వై.వి.సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - భీమునిపట్నం: కాబోయే పరిపాలనా రాజధాని ప్రధాన కేంద్రమైన భీమిలి సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి నిలిపారని టీటీడీ చైర్మన్, వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. శనివారం బోయపాలెంలో జరిగిన భీమిలి నియో జకవర్గం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమా వేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో భీమిలిని అత్యుత్తమ స్థాయిలో నిలుపుతామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని భీమిలి నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అవినీతికి ఆస్కారం లేకుండా పేదలందరికీ సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి కంకణబద్ధులై ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి.బాలరాజు, పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గడప-గడపకూ మన ప్రభుత్వంలో మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని జమాదులపాలెం గ్రామంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు మంజూరైన పథకాలకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా జమాదులపాలెంలో నిర్మించనున్న వైయస్సార్ జగనన్న ఇళ్ల కాలనీకి శంకుస్థాపన చేసి 134 మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేశారు. చామలవాకలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు పొడవైన నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. స్త్రీ నిధి రుణం కింద 3 కోట్ల 62 లక్షల రూపాయలు చెక్‌ను మంత్రి అమర్నాథ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జెడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు, వైస్ ఎంపీపీ నమ్మి మీనా, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, మలసాల కిషోర్, గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, గ్రామ సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమినాయుడు, ఉప సర్పంచ్ గూడుపు అప్పల నాయుడు, ఎంపీటీసీ సభ్యులు గూడుపు లక్ష్మీ రాజు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, వియ్యపు భూలేకనాయుడు, ఒమ్మి గంగు నాయుడు, బొట్ట రాజారావు తదితరులు పాల్గొన్నారు.

అవ్వా తాతల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం
ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

విశాలాంధ్ర - యలమంచిలి: పింఛన్లు పెంచుకుంటూపోతామన్న హామీని మీ బిడ్డగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తి రాజు (కన్నబాబు) అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి సభాధ్యక్షత వహించారు. నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథరావు పాల్గొన్నారు. ముందుగా సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. ముందుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం కన్నుమూసిన విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు మృతికి సంతాపంగా రెండు నిమిషాలు పాటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్.రాణి అమ్మాజి, ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు ఎర్రయ్యదొర, త్రినాథ్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణిరాము, కౌన్సిలర్లు సత్తిబాబు, మరనీ శ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి, వైసీపీ నాయకులు కద్రి శివ, పిల్లా త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం
ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

విశాలాంధ్ర - రావికమతం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ అనేక రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. శనివారం గుడివాడ పంచాయతీ పిల్లవానిపాలెం,దాసరిపాలెం గ్రామాలలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలు కాలేదని అది మన ఒక్క రాష్ట్రంలోనే అమలవుతున్నాయన్నారు. గత చంద్ర బాబు ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలు అయిందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసారని, అప్పటి చంద్రబాబు నాయుడు, వాళ్ళ నాయకులు దాచుకోవడం, దోచుకోవడం తప్ప ప్రజలకు సేవ చేసింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, మండల ఆగ్రో అడ్వైజరీ కమిటీ చైర్మన్ మండల పార్టీ నాయకులు కంచిపాటి జగన్నాధ రావు, తోటకూర పాలెం మాజీ సర్పంచ్ రుత్తల బాపు నాయుడు, ఇల్లప్ప సన్యాసినాయుడు, కవగుంట సర్పంచ్ వరహాలు, రావికమతం జడ్పీ హైస్కూల్ చైర్మన్ ప్రసాద్, మాజీ కోపరేటివ్ అధ్యక్షులు త్రిమూర్తులు, తహశీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు, హౌసింగ్ ఏఈ రామచంద్రరావు, పంచాయతీ రాజ్ ఏఈ సుమతి పాల్గొన్నారు.

సంగంలో రీ సర్వే

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని మత్స్య పురం పంచాయతీ సంగం గ్రామంలో రీ సర్వేను అధికారులు చేపట్టారు. గత వారం రోజులుగా సర్వే నిర్వహిస్తున్నామని గ్రామ సర్వేయర్ నాయుడు, ఫారెస్ట్ బీట్ అధికారి జి.దనేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల క్రీడలు అభినందనయం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: నిరంతరం సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులు క్రమం తప్పకుండా క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శనివారం ఇక్కడ పోర్టు మైదానంలో సాక్షి, లోకల్ చానల్స్ క్రికెట్ పోటీలకు మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నగరాభివృద్ధిలో పాత్రికేయులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ఈ నెల మూడు నుంచి 12 వరకు జర్నలిస్టుల క్రీడలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల్లో ప్రజా ప్రతినిదులను అధికారులను దశలవారీగా భాగస్వామ్యం చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షులు ఆర్.నాగ రాజు, కార్యదర్శి దాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో ప్రాంతీయ స్థాయి మేధాప్రతియోగిత పోటీలు

విశాలాంధ్ర - పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీలో శనివారం ప్రాంతీయ స్థాయి మేధా ప్రతి యోగిత పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను సింహాద్రి ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ పోటీలో నాలుగు కేటగిరీల కింద దక్షిణ ప్రాంత ప్రధాన కార్యాలయంతో సహా వివిధ ప్రాజెక్టులకు చెందిన మొత్తం 21 జట్లు పాల్గొన్నాయి. ఇందులో విజేతలు త్వరలో జరిగే జాతీయ స్థాయి మెరిట్ పోటీల్లో పాల్గొంటారని అధికారులు చెప్పారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ చీఫ్ జనరల్ మేనేజర్ బి.రామారావు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ డిపి పాత్ర, సి అండ్ ఎం జనరల్ మేనేజర్ రష్మీ రంజన్ పరిదా,సంజయ్ దేవధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మాధవ్‌కు అశోక్ గజపతి పరామర్శ

విశాలాంధ్ర - గాజువాక: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భాజపా మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ దివంగత నేత పీవీ చలపతిరావు మృతి పట్ల మాజీ కేంద్రమంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు అశోక్ గజపతిరాజు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. స్వర్గీయ పీవీ చలపతిరావు కుమారుడు ఎమ్మెల్సీ పివియన్ మాధవ్, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ పీవీ సేవలను కొనియాడారు. అలాగే గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్ ఎల్ సి వంశీ కృష్ణ యాదవ్, విజయనగరం జిల్లా వైసీపీ నాయకులు చిన్న శ్రీను కూడా మాధవ్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రమైన హుకుంపేటలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవని ఎమ్మార్వో రాజ్యలక్ష్మి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని అక్రమంగా బినామీల పేర్లుతో కొంతమంది గిరిజనేతరులు గృహాలు, దుకాణాలు ప్రభుత్వ స్థలాలో నిర్మాణాలు చేస్తున్న వాటిని తహశీల్దార్ పరిశీలించారు. ప్రభుత్వ ఆధికారులు అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలోని గిరిజనేతరులు బినామీల పేర్లుతో నిర్మాణాలు చేసిన వాటిని పూర్తిగా తొలగిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైన నిర్మాణాలు నిలుపుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంగరావు, వీఆర్వో కొండలబాబు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెద బయలు: మండలంలో ప్రధానో పాధ్యాయుల సమీక్ష సమావేశంలో శనివారం పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ జరిగింది. మండల విద్యాశా ఖధికారి కె.సింహాచలం ముఖ్య అతిథిగా, ఏపిటి.డబ్ల్యూ ఆర్ఎస్. పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ రావు, గౌరవ అతిధిగా పిఆర్‌టియు యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ సి హెచ్.వరప్ర సాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ శెట్టి వరప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.బి.ఎల్.స్వామి, పీఆర్‌టీయూ మండల గౌరవ అధ్యక్షులు చెట్టి ఉమా మహేష్, మండల కార్యవర్గ సభ్యులు చెట్టి ప్రవీణ్, గంగమ్మ, సారె నాగరాజు, కె.మల్లేశ్వరరావు, బి.చంటి బాబు, కె.మయూరి, దీప్తి, హిమబిందు ఊర్మిళ, చంద్రకళ, సంతోషి పాల్గొన్నారు.

విజ్ఞాన్ విహార్ ఆవాస విద్యాలయం వార్షికోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో గుడిలోవ విజ్ఞాన్ విహార్ ఆవాస్ విద్యాలయం వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కళా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలను భారతదేశ మొదటి మహిళ సైకియాట్రిస్ట్ హరిచంద్ర తీరీటికల్ ఫిజిక్స్ శత జయంతి సంవత్సరం సందర్భంగా అంకితమిచ్చినట్లు తెలియజేశారు. సైంటిస్ట్ వైవిఎస్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు, వృత్తితో పాటు దేశ సేవ యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో దూసు రామకృష్ణారావు, పేరు రామకృష్ణమూర్తి, పివి నారాయణరావు, జి సుబ్రమణ్యేశ్వరరావు, కె ఎస్ ఎస్ రాజేశ్వరరావు, పి నాగలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం సమస్యలపై వినతి

విశాలాంధ్ర -గోపాలపట్నం: పంచగ్రామాల భూ సమస్యపై, బి.ఆర్.టి.ఎస్ సమస్యపై గ్రేటర్ విశాఖ వైసీపీ భీమిలి నియోజక వర్గ అంతర్గత సమావేశంలో భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర పార్టీ పరిశీలకులు టి. టి. డి. చైర్మన్ వై. వి. సుబ్బారెడ్డి , విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, భీమిలి నియోజక వర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజులకు వినతి అందించారు. ఈ సమావేశంలో 98 వార్డు అధ్యక్షులు కొలుసు ఈశ్వర రావు, అడవివరం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు కద్రి అప్పలస్వామి, డైరెక్టర్లు బోర. ప్రసాద్ రెడ్డి, కోరాడ ఈశ్వరరావు, మజ్జి ధర్మ రాజు, లండ రమణ, 98 వార్డు 528 సచివాలయం కన్వీనర్ దొంతల సంతోష్, సీనియర్ నాయకులు పీతల అప్పలరాజు, దల్లి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

అక్రమ కట్టడాలకు స్పందించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - పాడేరు: పాడేరు పట్టణ కేంద్రంలోని రెవిన్యూ ప్రభుత్వ స్థలాలలో గిరిజనేతరులు అక్రమ కట్టడాలు, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తున్నారని వరుస కథనాలపై రెవిన్యూ అధికారులు స్పందించారు. రెవిన్యూ క్వార్టర్స్ సమీపంలో ప్రముఖ వ్యాపారి రెవిన్యూ స్థలంలో కబ్జా చేసి, అక్రమ కట్టడాలు చేస్తున్నారు. ఎట్టకేలకు రెవిన్యూ అధికారులు అక్రమ కట్టడాలు అడ్డుకుని, భవన నిర్మాణ పనులు నిలిపివేశారు. ప్రభుత్వ స్థలం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని, 1/70 చట్టానికి అతిక్రమించి కట్టడాలు చేస్తే ఎల్టీఆర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం రెవిన్యూ ఆర్ ఐ భాస్కర్ రావు, వి ఆర్ వో జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

మిద్దె తోటలతో ఆరోగ్యం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మిద్దె తోటలు పెంచండి ఆరోగ్యంగా జీవించడానికి ఉపకరిస్తుంది అని ప్రముఖ రైతు సలహాదారు కర్రి రాంబాబు పేర్కొన్నారు. గాదిరాజు ప్యాలెస్ వద్ద ప్రకృతి రైతుల మేళాలో నిర్వహించిన మిద్దె తోట శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఏ సీజన్లో ఏ పంటలు వెయ్యాలి వచ్చే జబ్బులు నివారణకు ఏమి చేయాలనేది వివరించారు. జట్టు బావ సమాఖ్య నిర్వాహకురాలు పద్మజను సన్మానించారు. ఈ కార్రమంలో భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, విశాఖ గార్డెన్స్ ప్రతినిధి ఉషా గజపతి రాజు, గో ఆధారిత ప్రకృతి పంటల మేళా నిర్వహణ సంఘం అధ్యక్షులు పిఎల్ఎన్ రాజు, సీనియర్ జర్నలిస్ట్ ఎం.యుగంధర్ రెడ్డి, బోన్సాయ్ వృక్షాల సంఘం అధ్యక్షులు జీఎస్ఎన్ రాజు, రైతు మిత్ర ప్రతినిధి దాట్ల వర్మ, గ్రీన్ క్లైమేట్ టీమ్ జెవి రత్నం, సంకల్ప ఆర్ట్స్ విలేజ్ ఆకుల చలపతిరావు, సత్వా నేచురల్ మధుసూదన రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అడ్డుగోలుగా పింఛన్లు రద్దు

విశాలాంధ్ర - దేవీపట్నం: పెంచుతున్న పింఛన్లకు అనుగుణంగా అర్హులైన పెన్షన్లను రద్దు చేస్తూ పెన్షన్‌దారులను మానసికంగా జగన్ ప్రభుత్వం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని రంపచోడవరం టిడిపి మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ నూనెపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వృద్ధాప్యంలో ఉన్న మహిళల పింఛన్లు రద్దు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ ఇన్ఛార్జ్ వంతల రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కారం సురేష్, మండల ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంతమోహన్, మండల తెలుగు యువత అధ్యక్షులు శిద్దా వెంకన్న, తామరపల్లి పంచాయతీ గ్రామ కమిటి అధ్యక్షులు ఈక నాగన్న దొర, దిడ్డి జనార్ధన్, నరసిరెడ్డి, తెల్లం భద్రం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొర్లె సునీత పాల్గొన్నారు.

పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన టౌన్ ప్లానింగ్ అసోసియేషన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీ20 సదస్సు ఏర్పాట్లపై సన్నాహక సమావేశానికి శనివారం విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి వై. శ్రీలక్ష్మిని వి ఎం ఆర్ డి ఏ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జీవీఎంసీ జోన్ 2 ఏసీపీ కె. వెంకటేశ్వరరావు అసోసియేషన్ నేతలు, జీవీఎంసీ లో వివిధ జోన్ల ఏసీపీ లు రమణమూర్తి, శాస్త్రి, అరుణవల్లి, రఘునాథరావు తదితరులు కలిశారు.

పంచగ్రామాల భూ సమస్యపై ధర్నా

విశాలాంధ్ర -సింహాచలం: గ్రేటర్ 98వ వార్డ్ లో ప్రజా రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచగ్రామాల భూ సమస్యపై ధర్నా జరిగింది. 2019లో జీఓ నెం794, అదే ఏడాది మరో ముగ్గురు సభ్యులు కు కమిటీ లో స్థానం కల్పించి అక్టోబర్ లో జీఓ నెం 854 జీవులు జారీ చేసి రెండున్నర ఏళ్ళు గడుస్తున్నా ఫలితం శున్యం కార్యదర్శి టివి కృష్ణంరాజు అన్నారు. 1996-97లో దేవస్థానం కు ఇచ్చిన పట్టాలు రద్దు పరచి పంచగ్రామాల రైతులు, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. చిన్న చిన్న మరమ్మత్తులు, నిర్మాణాలు చేసుకో నివ్వకుండా దేవస్థానం భూపరి రక్షణ సిబ్బంది, అధికారులు ప్రజల్ని పెడుతున్నారని గతనెలలో జరిగిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ తో స్వయంగా పాలకమండలి సభ్యులు పిర్యాదు చేశారని గుర్తచేశారు. దశాబ్దాలు గడిచినా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయడం లేదని, ఇకపై ప్రజల్లో తిరుగుబాటు, రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని పలువురు నాయకులు, సంఘ సభ్యులు అన్నారు. కార్యక్రమంలో పంచగ్రామాల ప్రజలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం సాయి లక్ష్మీ మెడికల్ షాప్ ఎదుట ప్రాంగణమందు శనివారం బి ఆర్ ఎస్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి గౌట్ చర్మం లాగినట్లు ఉండటం వంటి దీర్ఘకాలిక వ్యాధుల రోగులను డాక్టర్ దత్త కుమార్ రక్త పరీక్షలు నిర్వహించారు. మందులు అదనంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర - హుకుంపేట: సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శనివారం గత్తుం పంచాయితీ కిముదుపుట్టు, మండిపుట్టు, జీలుగులపుట్టు, చీకటి పుట్టు గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. 231 గడపలకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రజల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గిరిజనులతో కలిసి గిరిజనుల ఆల్పాహారం సోడే అంబలిని భుజించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలు మాట తప్పకుండ నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు,స్థానిక సర్పంచ్ పాడి పోతురాజు, ఎంపిటీసీ సభ్యురాలు సంబాయి కొండమ్మ,సొసైటీ బ్యాంకు చైర్మెన్ రామకృష్ణా స్థానిక నాయకులు శోభన్, భీమ్ నాయుడు, చిన్నయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు 30 బేబీ పల్పర్‌లు పంపిణీ

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలో కుంబిడిసింగి పంచాయతీ సంగం గ్రామంలో శనివారం కాఫీ రైతులకు 30 బేబీ పల్పర్ల యంత్రాలను జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్పర్సన్ మినుముల సరస్వతీదేవి, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అప్పలనాయుడు, ఎఫ్ సి ఎం జె పాత్రుడు, లై జ న్ వర్కర్లు కాఫీ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం వెంకటాపురం యూపీ పాఠశాలలో శు క్రవారం మధ్యాహ్నం ఆనందపురం ఆంధ్ర బ్యాంకు పూర్వపు మేనేజర్ వంతరాం చంద్రమౌళి విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు స్వీట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. తన మనవడు షన్విక్ సాయి వేదాంశ్ పుట్టినరోజు సందర్భంగా వీటిని పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రతి ఏటా ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు వెంకట్రావు వర్మ, రూప, అపరంజి, జయభారతి, నిర్మల, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - గంగవరం: గంగవరం పోలీస్ స్టేషన్ ఆవరణ, జూనియర్ కాలేజీలో శనివారం రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీర్ బంజా దేవ్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లాయర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రజాక్, ఎంఈఓ మల్లేశ్వరరావు, కాలేజీ ప్రిన్సిపాల్ కృష్ణ, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సీలేరు సర్పంచ్‌గా వల్లీప్రసాద్

విశాలాంధ్ర - సీలేరు: జికెవీధి మండలం సీలేరు మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా కొప్పిశెట్టి వల్లీప్రసాద్‌ను నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు ఉత్తర్వులు జారీ చేశారు. సీలేరు సర్పంచ్‌గా పని చేస్తున్న కొర్రా పరదేశి గత ఏడాది నవంబర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం ప్రస్తుతం ఉప సర్పంచ్‌గా పని చేస్తున్న కె.వల్లీప్రసాద్‌కు సర్పంచ్ బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

మోడల్ స్కూల్లో ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో మరుపాక ఏపీ మోడల్ స్కూల్‌లో వందమంది విద్యార్థులకు ట్యాబ్‌లను పిన్సిపల్ కె.సత్య సునీల్ శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఈ ట్యాబ్‌లను తప్పుగా ఉపయోగిస్తే వారికి సమాచారం తెలుస్తుందన్నారు. గ్రామ సర్పంచ్ వందూరి లావణ్య సత్తిబాబు, మోడల్ స్కూల్ చైర్మన్ రావి గోవిందా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా మంచిదన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ చదువు కొరకు ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మరుపాక ఎంపీటీసీ ఎం.సూర్యనారాయణ, గ్రామస్తులు గంగరాజు, రామరాజు, బాబురావు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్మికులను ఇబ్బందులకు గురిచేయవద్దు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులను ఇబ్బందులకు గురిచేయవద్దని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సోర్స్ సెంటర్స్ జంక్షన్‌లో కార్యకర్తల శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుందని, దీనిపై యాజమాన్యం స్పందించాలన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, ఎస్ఏ.నాయుడు, కొవిరి అవతారం, సాహూ, పోతారెడ్డి, పీవీ.నగేష్, రమణమూరి గంగవరం గోపి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విస్తరణ దిశగా స్కోడా ఆటో ఇండియా

విశాలాంధ్ర - విశాఖ సిటీ: స్కోడా ఆటో ఇండియా 2023లో దాని వృద్ధిని మరింత వేగవంతం చేయాలని చూస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. 2023 ఎజెండాలో రెండంకెల వృద్ధి లక్ష్యంగా కొనసాగుతుందని, నిరంతర ఉత్పత్తి సంబంధిత చర్యలు 2023 కోసం ప్లాన్ చేయబడ్డాయి కస్టమర్ టచ్ పాయింట్లను విస్తరించడం ఈ సంవత్సరం కొత్త నగరాల్లోకి ప్రవేశించడం, కస్టమర్ సెంట్రిసిటీ, కస్టమర్ సంతృప్తిపై స్కోడా ఆటో దృష్టిసారించిందన్నారు. 2025 నాటికి 1,00,000 యూనిట్ల అమ్మకాలను సాధించడం లక్ష్యమని, స్కోడా ఆటోకు సంబంధించిన మొదటి మూడు మార్కెట్లలో భారతదేశం ఒకటన్నారు. కంపెనీ ఇప్పటికే 2021 కంటే 2022లో వార్షిక అమ్మకాలను రెట్టింపు చేసిందని, 2022లో 53,721 యూనిట్ల అమ్మకాలతో, స్కోడా ఆటో ఇండియా గత ఏడాది కంటే 125 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు.

మలేరియా విభాగంలో భారీగా డీజిల్, పెట్రోల్ కుంభకోణం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీలో అన్ని వార్డుల్లో మలేరియా ఇన్స్పెక్టర్లు డీజిల్, పెట్రోల్ కుంభకోణాలకు పాల్పడుతున్నారని మలేరియా దోమల నివారణ కమిటీ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం జీవీఎంసీ సమావేశ మందిరంలో ఏ జె స్టాలిన్, ఏ వి సురేష్, ఇమ్రాన్, పీవీ నరసింహం, బొమ్మిడీ రమణ, కొణతాల నీలిమ భర్త (భాస్కర్) చీఫ్ మెడికల్ ఆఫీసర్ శాస్త్రి, అదనపు కమిషనర్ సన్యాసిరావులు పాల్గొన్నారు. వార్డుల్లో హ్యాండ్ ఫాగింగ్ యంత్రానికి రోజు 15 లీటర్లు డీజిల్, 1.875 లీటర్ల పెట్రోలు జీవీఎంసీ సరఫరా చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వార్డుల్లో కనీసం ఒక లీటర్ కూడా డీజిల్ వాడకుండా మలేరియా ఇన్స్పెక్టర్లు, వర్కర్లు కుమ్మక్కై డీజిల్ కుంభకోణానికి పాల్పడుతున్నారని సభ్యులు ఆరోపించారు. మెగా ఫాగింగ్ యంత్రానికి రోజుకు 100 లీటర్లు డీజిల్, 10 లీటర్లు పెట్రోల్ జీవీఎంసీ సరఫరా చేస్తుందని, 8 జోన్లలో 8 యంత్రాలు ఉన్నాయని, అవి కూడా సక్రమంగా పూర్తిస్థాయిలో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదని సభ్యులు మండిపడ్డారు. గాజువాక జోన్‌లో 24 వార్డులకి ఒకే మలేరియా ఇన్స్పెక్టర్ ఉన్నారని, అన్ని జోన్లో ఇదే పరిస్థితి ఉందని సభ్యులు పెద్ద ఎత్తున ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పూర్తిస్థాయి పర్యవేక్షణ లేకపోవడంతోనే మలేరియా ఇన్స్పెక్టర్లు దోపిడీకి అడ్డుకట్టలేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

దాకమర్రి ఎల్ఐజి ప్లాట్ల కేటాయింపు

విశాలాంధ్ర - విశాఖ : భీమునిపట్నం మండలం దాకమర్రిలో వి.ఎం.ఆర్.డి.ఏ. అభివృద్ధి చేసిన 'దాకమర్రి లే అవుట్ లోని ఎల్ ఐ జి ప్లాట్లకు బాలల ప్రాంగణంలో శనివారం డ్రా నిర్వహించారు. వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్కరమని విజయనిర్మల దీన్ని ప్రారంభించి 150 ఎల్ఐజి ప్లాట్ల కేటాయింపులు పూర్తి చేసారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్లాటు చదరపు గజం ధర రూ.9,000 నిర్ణయించారు. దానికి అనుగుణంగా ప్లాటు కేటాయింపులు పారదర్శకంగా నిర్వహించి, లాటరీ ద్వారా విజయవంతమైన వారికి వెంటనే కేటాయింపు ప్రొసీడింగ్స్ అందజేసారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ప్రొసీడింగ్స్ లో ప్లాటు వివరాలతో పాటుగా, ప్లాట్ విస్తీర్ణం, ధర, కేటాయింపుదారుని పేరు, చిరునామా తదితర వివరాలు పొందుపరిచారు. ప్లాట్లు పొందిన వారు మూడు పని దినాలలో కేటాయించిన ప్లాటు ధరలో 10 శాతం చెల్లించాలి. మిగిలిన 90 శాతం మూడు సులభ వాయిదాలలో (ప్రతీ రెండు నెలలకు ఒక వాయిదా చెప్పున చెల్లించే అవకాశం కల్పించారు. ఈ కేటాయింపుదారుల వివరాలను వెబ్ సైట్ www.vmrda.gov.inలో, వి ఎం ఆర్ డి ఏ నోటీసు బోర్డులో ఉంచినట్టు తెలిపారు. ఈ లాటరీలో కేటాయింపులు జరగని 118 దరఖాస్తుదారులకు ఇఎండి సొమ్ములను వెనక్కి ఇచ్చారు. మిగిలినవారు కార్యాలయం పని దినాలలో 8 వ అంతస్థులో ని అలాట్ మెంట్ విభాగంలో ఆధార్, టోకెన్ నెంబర్ తో వచ్చి చెక్ ని పొందాలని కార్యదర్శి టి.వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఏ. కార్యదర్శి టి. వేణు గోపాల్, చీఫ్ అర్బన్ ప్లానర్ ప్రభాకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ భవాని శంకర్, గణాంక అధికారి నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్ కల్పించాలి

విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పేద ప్రజల కోసం విశాఖ నగరంలో ఆరిలోవ తో పాటు అనేక ప్రాంతాల్లో ఏళ్ల తరబడి నివాసం ఉన్నచోటే జీవో 296 ద్వారా సుమారు 70 వేల మందికి పట్టాలు ఇచ్చిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షాన ఉన్న నాయకుడని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. శనివారం ఉదయం ఎంవిపి కాలనీ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014లో, 2019 లో స్థిర నివాసం ఉన్నవారికి తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదల ందరికీ పట్టాలు ఇచ్చమని, వారందరికీ రెండేళ్ల తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకున్న హక్కును కూడా కల్పించినప్పటికీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కల్పించకుండా కాలయాపన చేస్తుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. గాజువాకలో 301 జీవో ద్వారా పేదలకు మేలు కలిగించామన్నారు. మధ్యతరగతి వారికి కొంత రుషం చెల్లించి రెగ్యులరైజేషన్ చేసుకొనే వెసులుబాటు కల్పించామన్నారు. సైకో ముఖ్యమంత్రి వచ్చాక పేదలకు న్యాయం చేయకుండా పెత్తందారులకే మేలు చేస్తున్నారని వెలగపూడి మండి పడ్డారు. తక్షణం పట్టాలిచ్చిన వారందరికీ రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు కాళ్ళ శంకర్, బో ట్టా రమణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ

విశాలాంధ్ర - హుకుంపేట: వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం పెదగరువు బాలికల ఆశ్రమ పాఠశాలలో అమెరికన్ ఇండో ఫౌండేషన్ సహకారంతో, విశాఖపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు, బాలిం తలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. హైరిస్క్ గర్భవతులను హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిఫారసుతో జిల్లా ఆస్పత్రికి తరలించాలని సూచించారు. పెద్ద గరువు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులకు 257 మందికి వైద్య సేవలు అందించారని చెప్పారు. ఆదివారం ఉప్ప ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహిస్తారని అన్నారు. రోటరీ క్లబ్ సహకారంతో 15తూనిక యంత్రాలను అంగన్వాడీ కేంద్రాలకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ లీలా ప్రసాద్, ఏ టి డబ్ల్యూ ఓ ఎల్. రజిని అమెరికన్ ఇండో ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీకృష్ణ, కేజీహెచ్ నుంచి వచ్చిన వైద్య నిపుణులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరుల పాల్గొన్నారు.

పవర్ కెనాల్ నుంచి నీటి విడుదల

విశాలాంధ్ర - సీలేరు: డొంకరాయి పవర్ కెనాల్‌కు మరమ్మతులు పూర్తి కావడంతో శుక్రవారం సాయంత్రం నుంచి ట్రయల్ రన్‌గా నీటిని పవర్ కెనాల్ నుంచి విడుదల చేశారు. గత డిసెంబరు 14న డొంకరాయి పవర్ కెనాల్‌కు గండిపడిన సంగతి తెలిసిందే. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండి పడిన ప్రదేశంను పరిశీలించి పనులు ఎలా చేపట్టాలో ఒక అవగాహనకు వచ్చారు. ఈ పనులను స్థానికంగా ఉన్న కాంట్రాక్టర్‌లకు అప్పగించారు. ఇది ఇలా ఉండగా గోదావరి డెల్టాకు సీలేరు నుంచి నీరు విడుదల చేయాలనే డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో పవర్ కెనాల్ లోపలి భాగం పనులు పూర్తి చేయాలని స్థానిక అధికారులకు జెన్‌కో ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు అందాయి. దీంతో యుద్ధ ప్రాతిపదికన డొంకరాయి పవర్ కెనాల్ లోపలి బాగం మరమ్మతులు చేపట్టారు. ఇందులో భాగంగా కాంక్రీట్ పనులు, రాతీ పనులు చేపట్టారు. పగలనక, రేయినక శ్రమించి కాంక్రీట్ పనులు పూర్తి చేశారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం లోపలి బాగం పనులు పూర్తి అవ్వడంతో డొంకరాయి పవర్ కెనాల్ నుంచి ట్రయల్ రన్‌గా నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ఆరున్నర అడుగులు మేరకు నీటిని విడుదల చేస్తున్నామని, ఈ నీటిని విడుదల చేసి కెనాల్‌లో పెట్రోలింగ్ చేస్తున్నామని ఎస్ఈ కెకెవి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. పవర్‌కెనాల్ పనులు పూర్తి కావడంతో ఏపీ జెన్‌కో డైరెక్టర్ ఎంవి.సత్యనారాయణ డొంకరాయి చేరుకుని అధికారులతో సమీక్షించారు.

96వ వార్డులో ఎమ్మెల్యే వర్సెస్ పీలా ప్రోటోకాల్ జగడం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 96 వార్డులో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ వర్సెస్ జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు మధ్య ప్రోటోకాల్ జగడం జరిగింది. జీవీఎంసీ నిదులు సుమారు 96 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం దీనికి వేదికగా మారింది. శనివారం ఎమ్మెల్యే అదీప్ రాజ్ చేతుల మీదుగా ఆయా పనులకు శంకుస్థాపన చేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. అయితే ప్రోటోకాల్ ప్రకారం స్థానిక కార్పొరేటర్ గా తనకు సమాచారం ఇవ్వకుండా ఎలా శంఖుస్థాపన చేస్తారంటూ పీలా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే రాకముందే ఆయాచోట్ల కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జీవీఎంసీ నిధులతో చేపట్టిన పనులకు స్థానిక కార్పొరేటర్ కు సమాచారం ఇవ్వరా అని పీలా మండిపడ్డారు. మేయర్ లేకుండా జీవీఎంసీ పనులకు ఎలా శంకుస్థాపన చేస్తారని ప్రశ్నించారు. జీవీఎంసీ నుండి నిధులు తానే మంజూరు చేయించాలని ఆయన చెప్పారు.

సంక్షేమ ఫలాల ఘనత సీఎందే

ఉప ముఖ్యమంత్రి బూడి

విశాలాంధ్ర - కె.కోటపాడు: ప్రజల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రేమాభిమానాలవల్లే గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించగలుగుతున్నామని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శనివారం చౌడువాడ శివారు మల్లంపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 23 లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా 167 ఇళ్లకు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరాతీశారు. డ్రైనేజీ, సిసి రోడ్లకు నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జడ్పిటిసి ఈర్లే అనురాధ, ఎంపీడీవో కె.శచిదేవి, వైసిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలు పొందండి

విశాలాంధ్ర - చింతపల్లి: భారత ప్రభుత్వం అందిస్తున్న న్యాయశాఖ, న్యాయబంధు యాప్ లు డౌన్లోడ్ చేసుకుని ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సేవలు పొందాలని ఉమ్మడి విశాఖ జిల్లా న్యాయ సేవ సదన్ కార్యదర్శి కేకేవి బుల్లి కృష్ణ అన్నారు. స్థానిక మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షురాలు, చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ రెడ్డి ప్రసన్నతో కలిసి శనివారం స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అట్టడుగు ఉన్న పేద ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించుటలో భారత ప్రభుత్వం న్యాయశాఖ ద్వారా ప్రతి సామాన్యులు మొబైల్ యాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని, నేరుగా న్యాయబందు యాప్ ద్వారా ఎటువంటి ఫిర్యాదులనైనా స్వీకరించడానికి న్యాయస్థానం ద్వారా అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సై రమణ, పారా లీగల్ వాలంటీర్ల, పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ పాల్గొన్నారు.

96వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 96వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ శనివారం శంకుస్థాపన చేశారు. 96వ వార్డు వైసీపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన దాడి ఉమా మహేష్ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని రాజుచెరువు, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ, ప్రశాంతి నగర్, బీసీ కాలనీ, మహిళా ప్రగతి కేంద్రం, ఏకలవ్య కాలనీలలో రోడ్లు కాలువలు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమ ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దాడి ఉమా మహేష్, వైసిపి నాయకులు ఎల్బీ నాయుడు, గొర్లె రాము నాయుడు, సీనియర్ నాయకులు దాడిరమణ చిట్టి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక టీడీపీ కార్పోరేటర్ పీలా శ్రీనివాసరావు అంతకు ముందే ఆయా పనులకు శంకుస్థాపన చేశారు.

రాములమ్మ మౌన దీక్షకు బిజెపి మద్దతు

విశాలాంధ్ర - చింతూరు: కూనవరం మండలం బాందారు గూడెం గ్రామ గిరిజన యువతి పి.రాములమ్మను మోసం చేసిన ముత్యాల శ్రీనును వెంటనే అరెస్టు చేసి గిరిజన యువతికి న్యాయం చేయాలని బిజెపి చింతూరు మండల కన్వీనర్ డి వి ఎస్ ఎన్ రమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యం పెళ్లిళ్ల పేరుతో వైద్యము పేరుతో యువతలను శ్రీను మోసం చేస్తున్న విషయం పిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకుపోవడం భాదాకరమని రాములమ్మ పోరాటానికి బిజెపి చింతూరు మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్రం అశోక్ ,మిడియం రమణమ్మ,సోడే సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చిత్తూరు మండల కేంద్రంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనులు భారీ ర్యాలీ శనివారం నిర్వహించారు. అమాయ కులైన గిరినులను ఇన్‌ఫార్మర్ల నెపంతో చంపటం అన్యాయమని పేర్కొంటూ బ్యానర్లు పట్టుకొని చట్టి గ్రామం నుండి చింతూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండలంలోని వివిధ గ్రామాల గిరిజనులు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం.